క్లుప్తంగా

ఏజెన్సీ చట్టాలను పరిరక్షించాలని వినతి

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పరిరక్షించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలం వచ్చిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్య నారాయణ మాట్లాడుతూ... కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను ఏజెన్సీలో అమలుచేసి రామయ్య భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలన్నారు. పర్ణశాల గెస్ట్ హౌస్‌ను మరమ్మతులు చేయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతి కల్పించాలని కోరారు. భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.

కార్మికులను వెనక్కి పంపడం సరికాదు

మణుగూరు టౌన్: మెడికల్ గ్రౌండ్ కింద చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కౌన్సెలింగ్ శుక్రవారం నిర్వహించినా క్వార్టర్లు కేటాయించకుండా యాజమాన్యం వెనక్కి పంపడం సరైంది కాదని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కాగితాల జత చేసి పంపిన తర్వాతే కౌన్సెలింగ్ ఉందని చాలా మంది కార్మికులు డ్యూటీలు వదులుకుని హాజరైతే మరోమారు రావాలని చెప్పడం సరికాదన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

ములకలపల్లి: గుట్టుచప్పుడుకాకుండా విక్రయిస్తున్న నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని జగన్నాథపురంలోని దుకాణంలో గుట్కాలు విక్రయిస్తున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రూ.వెయ్యి విలువగల గుట్కాప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, దుకాణం యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

బూర్గంపాడు: యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలకేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. నాయకులు మందా నాగరాజు, భజన సతీష్, యడమకంటి సుధాకర్‌రెడ్డి, భజన ప్రసాద్, నిమ్మల హరీష్, కిషోర్, గుండె వెంకన్న, దేగల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంలో నాయకులు కోరంపల్లి చెన్నారావు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎండీ.జహీరుద్దీన్, కోండ్రు భాస్కర్, శనగపాటి అంజి, మిరియాల అవినాష్, కారం సుధీర్, వెంకటేశ్, మడకం చిరుమప్ప, రవి, సున్నం సుధాకర్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

చంద్రుగొండ: సినీనటుడు మహేష్‌బాబు జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు మండలకేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు దాసరి రామారావు, బడుగు శంకర్, రాములు, లక్ష్మయ్య, కృష్ణంరాజు, దుర్గా, ప్రతాప్‌రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: సినీ నటుడు మహేష్‌బాబు జన్మదినం సందర్భంగా మండలంలోని సీటైప్ ప్రాంతంలోని బాలవెలుగు పాఠశాలలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటుచేశారు. మహేష్‌బాబు అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో అన్యాయం

బూర్గంపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పున్నంచంద్ అన్నారు. శుక్రవారం బూర్గంపాడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణాలతో ఆదివాసీల బతుకులను సమాధి చేస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏలకు నిధులు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాల మార్చారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆదివాసీల అభ్యున్నతికి ప్రభుత్వాలు పనిచేయాలన్నారు.

రైతులకు గొడుగులు పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న సూర్యనారాయణ

కరకగూడెం: మండల కేంద్రానికి చెందిన బైరిశెట్టి సూర్యనారాయణ శుక్రవారం తన జన్మదినం సందర్భంగా పలు గ్రామాలకు చెందిన సుమారు 500 మంది రైతులకు ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. స్థానిక ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు.

అడవితల్లి ముద్దుబిడ్డలు ఆదివాసీలు



మణుగూరు టౌన్ ర్యాలీలో నృత్యం చేస్తున్న ఆదివాసీలు



అడవితల్లి ముద్దుబిడ్డలు ఆదివాసీలు అని పలువురు అన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. కొమ్ము నృత్యాలు, డోలు మోతలతో వీధులన్నీ హోరెత్తాయి. ఆదివాసీ సంప్రదాయ వేషధారణలో పలువురు ఆకట్టుకున్నారు. ఆదివాసీ అమరవీరుల విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల జెండాలను ఆవిష్కరించారు. ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఆదివాసీలు అభివృద్ధి చెందాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి ఏకతాటిపైకి వచ్చి అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వాలు వారికి అండగా ఉండి, అభ్యున్నతికి సహకరించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్

ఘనంగా ఆదివాసీ దినోత్సవం
- డోలు మోతలు, కొమ్ము నృత్యాలతో హోరెత్తిన సంబురాలు
- ర్యాలీలు, జెండావిష్కరణలు



పినపాక: కొమరం భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలంఅర్బన్: ఆదివాసీ వంటలు రుచి చూస్తున్న జిల్లా అధికారులు, ఎమ్మెల్యే తెల్లం



అశ్వారావుపేటరూరల్: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా, నాయకులు



మణుగూరు రూరల్ : నివాళులర్పిస్తున్న ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు, నాయకులు



గుండాల: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ములకలపల్లి: జెండా ఆవిష్కరణలో ఆదివాసీ జేఏసీ నాయకులు



దుమ్ముగూడెంలో..



దమ్మపేటలో..



అశ్వాపురం: చింతిర్యాల క్రాస్ రోడ్డులో..



బూర్గంపాడు: ఉప్పుసాకలో..



భద్రాచలంఅర్బన్: సీపీఎం ఆధ్వర్యంలో..



అన్నపురెడ్డిపల్లిలో..



చంద్రుగొండలో..



కరకగూడెంలో..

ఆలయ ఉద్యోగులకు సత్కారం



బదిలీపై వెళ్తున్న ఉద్యోగులతో ఈఓ రమాదేవి, ఆలయ సిబ్బంది

భద్రాచలంటౌన్: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం నుంచి బదిలీపై యాదగిరిగుట్ట వెళ్తున్న నిరంజన్‌కుమార్, వీవీకే సత్యనారాయణ కుటుంబాలను శుక్రవారం ఆలయ ఈఓ రమాదేవి సత్కరించారు. ఈ సందర్భంగా ఈఓ రమాదేవి మాట్లాడుతూ... భద్రాద్రి రామయ్య భక్తులు మెచ్చేల సేవలు అందించి విధంగానే యాదగిరిగుట్టలోనూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులకు..

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన గార్డులను మురళీ మ్యాన్ పవర్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎస్అండ్‌పీసీ సిబ్బంది సూపర్‌వైజర్లు వి.శ్రీనివాస్, సుధీర్, శ్రీనివాస్, నర్సింహా తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దుమ్ముగూడెం: మండలంలోని ములకపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల్లో భాగంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 9 వరకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

దమ్మపేట: మండలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఏ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు ఉదయం 8 నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు.

చంద్రుగొండ: మండలకేంద్రంలోని 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఎంఎల్ నర్సింహారావు తెలిపారు. ఈ మేరకు మండలకేంద్రం, తిప్పనపల్లి, మహ్మద్‌నగర్, సత్యనారాయణపురం, బాలికుంట, బెండాలపాడు, గుర్రాయిగూడెం గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

హామీలు అమలు చేయకపోతే ఉద్యమిస్తాం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరుగ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ పిలుపు మేరకు అశ్వారావుపేట నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వాలని, వరదలకు నష్టపోయిన బాధితులకు తక్షణమే నష్ట పరిహారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు ముసలయ్య, అరవింద్, శ్రీను, కల్యాణ్, పుష్కర కుమార్, శ్రావణ్, శ్యాం, సుబ్బారావు, మణికంఠ పాల్గొన్నారు.

ఆస్పత్రి సందర్శన



మాట్లాడుతున్న మెచ్చా

అశ్వారావుపేటరూరల్: స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, జ్వర పీడితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇద్దరే వైద్యులు ఉండటాన్ని గమనించి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రిలో నిర్మిస్తున్న అదనపు భవన నిర్మాణం ఇప్పటికి పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి తక్షణమే నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. నాయకులు మోహన్‌రెడ్డి, సంపూర్ణ ఉన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న వెంకటరెడ్డి

చంద్రుగొండ : ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు కొడకండ్ల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలంలో ప్రధాన సాగునీటి వనరైన వెంగళరాయసాగర్‌కు గండి పడి రైతులు ఇబ్బందులు పడ్తున్నారని, ప్రభుత్వం సత్వరమే స్పందించి ప్రాజెక్ట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. నాయకులు దార వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, మెడా మోహన్ రావు, సత్తి నాగేశ్వరరావు, చినపిచ్చయ్య, కన్నయ్య పాల్గొన్నారు.

'మోడల్' పనుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్

దుమ్ముగూడెం : మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ పాఠశాల నిర్మాణ పనులను తహసీల్దార్ అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు

గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరియాలి

బూర్గంపాడు: పచ్చదనంతో గ్రామాలు వెల్లివిరియాలని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. శుక్రవారం బూర్గంపాడు పంచాయతీలో జరిగిన స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమలారెడ్డి, ఏపీఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



బూర్గంపాడు: మొక్క నాటుతున్న అధికారులు

మణుగూరురూరల్/మణుగూరుటౌన్: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పి.వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ సత్యనారాయణలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలంతా తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ములకలపల్లి: అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్లలో నాటిన మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎఫ్‌డీఓ దామోదర్‌రెడ్డి ఆదేశించారు. మండలపరిధిలోని రింగిరెడ్డిపల్లి, కొమరంభీంనగర్, రాచన్నగూడెం బీట్‌పరిధిలోని ప్లాంటేషన్లు ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రవికిరణ్, డీఆర్ఓ రాము, ఎఫ్‌బీఓ మహేశ్ తదితరులు పాల్గొన్నా



మణుగూరులో.



ములకలపల్లిలో..

కోతుల బెడద నివారించాలి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని ఆసుపాక గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉందని, తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు శుక్రవారం అశ్వారావుపేట ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన కొద్ది నెలలుగా గ్రామంలోకి పెద్ద సంఖ్యలో కోతులు చేరి, స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న చెట్లపై తిష్ట వేసి పాఠశాలకు వచ్చే విద్యార్థులపై దాడికి పాల్పడుతున్నట్లు వాపోయారు. దుర్గారావు, తుర్సం ముత్యాలు, బైగాని రాము, పైడి సోమరాజు, వెంకటేష్, పాయం చిన్ని పాల్గొన్నారు.

గ్రామాల్లో లోపిస్తున్న పారిశుద్ధ్యం

గుండాల: నెల రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని, వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి పరశిక రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో దోమతెరలు పంపిణీ చేయాలని, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా డాక్టర్ను నియమించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు తాటి రమేష్, కల్తీ ప్రమోద్, ఈసం సుధాకర్, కల్తీసారయ్య, దుగ్గి శేఖర్, బొమ్మెర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాలకులను ప్రశ్నించాలి

ములకలపల్లి: ఆదివాసీల హక్కుల సాధనకు పాలకులను ప్రశ్నించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలపరిధిలోని రాచన్నగూడెంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు కొర్సా గణపతి, మాజీ ఎంపీటీసీ మడకం విజయ, పద్దం లక్ష్మణరావు, ఒగ్గెల వెంకటేశ్, మడకం ఎర్రయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాడాలి

భద్రాచలంఅర్బన్: క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ జె.రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ శుక్రవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నిరసన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు, కార్మికులకు, ఇతర అన్ని వర్గాలకు, వ్యతిరేకంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబి.నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మి, నాయకులు వెంకట రామారావు, నాగరాజు, రామకృష్ణ, కోరాడ శ్రీనివాస్, రవి, సక్కుబాయి, రాధా, కనక శ్రీ, వెంకట్రావు, నాగమ్మ, లక్ష్మీకాంతం పాల్గొన్నారు.



భద్రాచలంఅర్బన్: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల శ్రీను, రాంప్రసాద్, భోగి సత్యం తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

దమ్మపేట: కేంద్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బడ్జెట్ ప్రతులను చేశారు.

కార్పొరేట్లకు అనుకూలంగా 'బడ్జెట్'

ములకలపల్లి: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించారని తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ములకలపల్లి ప్రధాన సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, గొగ్గెల ఆదినారాయణ, నిమ్మల మధు, రవీందర్, రాఘవయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



దమ్మపేట: ప్రతులను దహనం చేస్తున్న నాయకులు



ములకలపల్లి: రాస్తారోకో చేస్తున్న నాయకులు